ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 14-9-2025 సంపుటి : 1 సంచిక :92 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## పాలస్తీనా దేశం ఏర్పాటు అసాధ్యం: నెతన్యాహు

వెస్ట్ బ్యాంక్‌లో వేలాది కొత్త ఇళ్ల నిర్మాణానికి ఆమోదం

వివాదాస్పద ఈ-1 సెటిల్‌మెంట్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఒప్పందం



పాలస్తీనా దేశం ఏర్పాటును తాము అంగీకరించబోమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన ప్రకటన చేశారు. ఇకపై పాలస్తీనా అనే దేశం ఉండబోదని మిగతా 2లో

## బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోకు 27 ఏళ్ల జైలు శిక్ష

తిరుగుబాటుకు యత్నించిన కేసులో సుప్రీం కోర్టు సంచలన తీర్పు

బ్రెజిల్ రాజకీయాల్లో సంచలనం నమోదైంది.



బ్రెజిల్ రాజకీయాల్లో సంచలనం నమోదైంది. దేశంలో తిరుగుబాటుకు యత్నించారన్న ఆరోపణలతో నమోదైన కేసులో మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోను దోషిగా తేల్చిన సుప్రీం ఫెడరల్ కోర్టు, ఆయనకు 27 సంవత్సరాల మూడు నెలల కఠిన కారాగార శిక్ష విధించింది. మిగతా 2లో

## భారత్‌తో బంధం మాకు అత్యంత కీలకం

భారత్‌తో సంబంధం ప్రపంచంలోనే తమకు అత్యంత కీలకమైనదని వెల్లడి

భారత్‌లో అమెరికా రాయబారిగా ట్రంప్ నామినీ సెర్గియో గోర్ వ్యాఖ్య



ప్రపంచంలో అమెరికాకు అత్యంత ముఖ్యమైన సంబంధాలలో భారత్‌ది ఒకటని, భారత్ ఒక కీలక వ్యూహాత్మక భాగస్వామి అని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగతా 2లో

## నన్ను ఇరికించినవారిని వదిలే ప్రసక్తే లేదు



- నన్ను ఇరికించిన వారిని వదలను: కోర్టు వద్ద చెవిరెడ్డి వ్యాఖ్యల కలకలం
- లిక్కర్ స్కామ్‌లో తనను అన్యాయంగా ఇరికించారని చెవిరెడ్డి ఆవేదన
- దేవుడు అంతా చూసుకుంటాడని వ్యాఖ్య
- తనకు మద్యం తీసుకునే అలవాటు కూడా లేదన్న చెవిరెడ్డి

ఏపీ లిక్కర్ స్కామ్ కేసు లో నిందితుడిగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టు ఎదుట హైడ్రామా చేశారు.కోర్టు నుంచి బయటకు వస్తూ.. ఈ కేసులో తన తప్పేం లేదని, అయినా తనను ఇరికించారని వాపోయారు. తనకు మద్యం తాగే అలవాటు లేదు, మిగతా 2లో

## భారత ప్రధానిగా నాలుగోసారీ

# నరేంద్రమోదీనే

**వే2న్యూస్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

**ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌పై ప్రణాళిక ఆవిష్కరణ**

**2034 నాటికి రూ. 57 లక్షల కోట్ల జీఎస్‌డీపీ సాధనే లక్ష్యం**

**ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం రూ. 10 లక్షలు దాటించడమే టార్గెట్**

2034 నాటికి ఏపీ ఎలా ఉండబోతోందనే అంశాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు

సూపర్ సిక్స్‌తో సంక్షేమం, ప్రణాళికలతో అభివృద్ధికి సమ ప్రాధాన్యం

కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలేనని ధీమా వ్యక్తం చేసిన సీఎం

భారతదేశానికి నాలుగోసారీ ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు.

వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగుతాయని ఆయన అన్నారు.

ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.

వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా.

కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం.

సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం.

అమరావతి : భారతదేశానికి నాలుగోసారీ ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగుతాయని ఆయన అన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం మిగతా 2లో



రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు' అని చంద్రబాబు తేల్చి చెప్పారు.ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు.

## డయేరియాతో ఎవరూ చనిపోలేదు..

## వదంతులు నమ్మొద్దు



- డయేరియా కేసులు నమోదైన విజయవాడ లోని న్యూరాజరాజేశ్వరిపేటలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు
- ప్రభుత్వ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.
- మరో మంత్రి నారాయణ, ఎంపీ కేశినేని చిన్నితో కలిసి డయేరియా ప్రభావిత ప్రాంతంలో ఆయన పర్యటించి బాధితులను పరామర్శించారు.

విజయవాడ: డయేరియా కేసులు నమోదైన విజయవాడ లోని న్యూరాజరాజేశ్వరిపేటలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని వైద్యఆరోగ్యశాఖ మిగతా 2లో

## కర్నూలు జిల్లా కలెక్టర్‌గా

## డా. ఏ. సిరి బాధ్యతల స్వీకరణ





(న్యాయం న్యూస్ ) సెప్టెంబర్ 13 : ప్రతినిధి కర్నూలు: ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని నూతన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు.శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమెను అధికారులు, సిబ్బంది ఆహ్వానించారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా పనిచేస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్‌గా నియమితులైన డా. సిరికి మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా డా. సిరి, గత కలెక్టర్‌గా పనిచేసిన మిగతా 2లో

## శ్లాబ్ ఎక్కడిదాకా అయింది.. బిల్లులు వస్తున్నాయా?



టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ నుంచి మాట్లాడుతున్న పొంగులేటి

ఇందిరమ్మ లబ్ధిదారులతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి పొంగులేటి

ఇందిరమ్మ ఇళ్ల కాల్ సెంటర్ ప్రారంభం

టోల్ ఫ్రీ నంబర్ 1800 599 5991

'హలో... నేను గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మాట్లాడుతున్నా. మీకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు వచ్చిందా.. దానికి సంబంధించిన బిల్లులు వస్తున్నాయా.. మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం

## చేయడమే చంద్రబాబు లక్ష్యం

**విశాఖ ఉక్కు పరిరక్షణే తమ పార్టీ లక్ష్యం**

ప్రైవేటీకరణ చేయనివ్వం: చంద్రబాబుకు ఎమ్మెల్సీ బొత్స హెచ్చరిక

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమంతోనే సాధ్యమన్న బొత్స

ప్లాంట్ ను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వబోమని వ్యాఖ్య



విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి వేడి పుట్టిస్తోంది. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## మీ స్పందన తెలియజేయండి



- ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంలో కీలక మలుపు
- తాము పార్టీ మారలేదని, బీఆర్ఎస్‌లోనే ఉన్నామని ఎమ్మెల్యేల వెల్లడి
- అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశామన్న శాసనసభ్యులు మిగతా 2లో

## సర్కార్ నడుపుతున్నరా..

# సర్కస్ నడుపుతున్నరా

**యాకుత్‌పురా మ్యాన్‌హోల్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం**

**ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం వల్లే ప్రమాదాలు**

**రేవంత్ - బీజేపీల రహస్య మైత్రికి.. ఇది తాజా ఉదాహరణ మాత్రమే!**

జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటున్నాయని వెల్లడి

యాకుత్‌పుర పరిధి రెయిన్ బజార్ డివిజన్, మౌలాకా ఛిల్లా బస్తీలో తెరిచి ఉంచిన గుంతలో ఓ చిన్నారి పడిపోయిన ఘటన హాట్ టాపిక్‌గా మారింది.

తప్పు మాదంటే మాది కాదంటూ హైడ్రా, జీహెచ్ఎంసీ , జలమండలి శాఖలు కీచులాడుకుంటున్నాయి.

ఈ నేపథ్యంలోనే చిన్నారి మ్యాన్‌హోల్‌లో పడిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వంపై సీరియస్ అయ్యారు.

సర్కార్ నడుపుతున్నరా.. లేక సర్కస్ నడుపుతున్నరా అని మండిపడ్డారు.ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల నగరంలో నిన్న ఒక చిన్నారి తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో పడిపోయిందని ఫైర్ అయ్యారు.

అదృష్టవశాత్తూ పాప ప్రాణాలు దక్కాయని చేసిన తప్పును దిద్దుకోవాల్సిన మున్సిపల్ శాఖలోని మూడు విభాగాలేమో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

తప్పు హైడ్రాది అని జీహెచ్ఎంసీ ప్రకటిస్తే.. తప్పు మాది కాదని జలమండలిది అని హైడ్రా చేతులు దులుపుకుందని ఆరోపించారు.


ఆ వెంటనే అసలు మాకేం సంబంధం లేదని జలమండలి చేతులెత్తేసిందని సెటైర్లు వేశారు.

యాకుత్‌పుర పరిధి రెయిన్ బజార్ డివిజన్, మౌలాకా ఛిల్లా బస్తీలో తెరిచి ఉంచిన గుంతలో ఓ చిన్నారి పడిపోయిన ఘటన హాట్ టాపిక్‌గా మారింది. మిగతా 2లో



హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు.

## గ్రూప్ -1పోస్టుల పేరిట రూ.1700 కోట్ల కుంభకోణం



- కాంగ్రెస్ నేతలు గ్రూప్-1 పోస్టుల పేరిట రూ.1700 కోట్ల కుంభకోణానికి తెరతీశారని మాజీ ఐపీఎస్, బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు.
- తాను, దాసోజు శ్రవణ్‌తో కలిసి, కేటీఆర్ ఆదేశాల మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యాలయానికి వెళితే, అక్కడ ఓ నిరుద్యోగి చెప్పిన మాటలు విని విస్తుపోయానన్నారు.

వార్తలు
జాతీయ తెలుగు దినపత్రిక
14-09-2025

## పాలస్తీనా దేశం ఏర్పాటు అసాధ్యం: నెతన్యాహు

ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటనకు బలం చేకూరుస్తూ, వెస్ట్ బ్యాంక్‌లోని మాలే అదుమిమ్ సెటిల్‌మెంట్ ప్రాంతంలో ఆయన పర్యటించారు. ఈ భూభాగంలో వేలాది కొత్త గృహాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. జెరూసలేంకు తూర్పున ఉన్న ఈ ప్రాంతంలో వివాదాస్పద 'ఈ-1' సెటిల్‌మెంట్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించిన ఒప్పందంపై కూడా నెతన్యాహు సంతకం చేశారు.ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాలస్తీనాకు ప్రత్యేక దేశంగా గుర్తింపు ఇచ్చేందుకు కొన్ని పశ్చిమ దేశాలు ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో నెతన్యాహు ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఖతార్‌లో హమాస్ నేతలపై దాడి విషయంలో అంతర్జాతీయంగా విమర్శలు ఎదుర్కొంటున్నప్పటికీ, ఇజ్రాయెల్ ఈ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. ఒకవేళ మిత్రదేశాలు కూడా వ్యతిరేకిస్తే ఇజ్రాయెల్ ఒంటరిగా నిలబడాల్సి వస్తుంది.జెరూసలేంకు తూర్పున సుమారు 12 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ఈ-1 ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టాలని ఇజ్రాయెల్ చాలాకాలంగా భావిస్తోంది. అయితే, అమెరికా, యూరోపియన్ దేశాల ఒత్తిడితో 2012 నుంచి 2020 వరకు ఈ ప్రాజెక్ట్ నిలిచిపోయింది. ఇప్పుడు రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి కూడా తుది ఆమోదం లభించడంతో, ఈ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించారు.

## బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోకు 27 ఏళ్ల జైలు శిక్ష

ఈ కేసుకు సంబంధించి ఐదుగురు సభ్యుల ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు బోల్సోనారోను దోషిగా నిర్ధారిస్తూ గురువారం తీర్పు వెలువరించారు.తిరుగుబాటుకు కుట్ర పన్నడం, ప్రజాస్వామ్య పాలనను హింసాత్మకంగా రద్దు చేసే ప్రయత్నం, సాయుధ క్రిమినల్ సంస్థలో భాగస్వామ్యం, ప్రభుత్వ ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించడం, వారసత్వ సంపదను ధ్వంసం చేయడం వంటి ఐదు కీలక అభియోగాలపై 70 ఏళ్ల బోల్సోనారోను దోషిగా తేల్చారు. జస్టిస్ కార్మెన్ లూసియా, జస్టిస్ క్రిస్టియానో జానిన్ గురువారం తమ ఓటు వేయడంతో శిక్ష ఖరారైంది. అంతకుముందే జస్టిస్ అలెగ్జాండర్ డి మోరేస్, జస్టిస్ ఫ్లేవియో డీనో కూడా ఆయనను దోషిగా పేర్కొన్నారు. అయితే, ధర్మాసనంలోని జస్టిస్ లూయిజ్ ఫక్స్ మాత్రం బోల్సోనారోను నిర్దోషిగా ప్రకటించారు.ప్రస్తుతం బోల్సోనారో గృహ నిర్బంధంలో ఉన్నారు. ఈ తీర్పుపై 11 మంది సభ్యులు గల పూర్తిస్థాయి సుప్రీం కోర్టు ధర్మాసనానికి అప్పీల్ చేసుకునే అవకాశం ఆయనకు ఉంది. విచారణ తుది దశకు ఆయన వ్యక్తిగతంగా హాజరుకాలేదు. కాగా, 2026 అధ్యక్ష ఎన్నికల్లో తాను పోటీ చేయకుండా అడ్డుకునేందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బోల్సోనారో గతంలో ఆరోపించారు.ఈ తీర్పుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు.

## భారత్‌తో బంధం మాకు అత్యంత కీలకం

భారత్‌లో అమెరికా తదుపరి రాయబారిగా అధ్యక్షుడు ట్రంప్ నామినేట్ చేసిన సెర్గియో గోర్, తన నియామకానికి సంబంధించిన సెనేట్ విచారణలో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ప్రస్థానం కేవలం ఆ ప్రాంతాన్నే కాకుండా యావత్ ప్రపంచ గమనాన్ని నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.సెనేట్ విచారణలో సెర్గియో గోర్ మాట్లాడుతూ, తాను రాయబారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్‌తో రక్షణ, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. "భౌగోళికంగా భారత్ స్థానం, దాని ఆర్థిక వృద్ధి, సైనిక సామర్థ్యాలు ఆ దేశాన్ని ప్రాంతీయ స్థిరత్వానికి మూలస్తంభంగా నిలబెట్టాయి. ఇరు దేశాల ఉమ్మడి భద్రతా ప్రయోజనాలను, శ్రేయస్సును ముందుకు తీసుకెళ్లడంలో భారత్ పాత్ర ఎంతో కీలకం" అని ఆయన వివరించారు. రక్షణ సహకారం, న్యాయమైన వాణిజ్యం, ఇంధన భద్రత, సాంకేతిక రంగాలలో పురోగతి సాధించడమే తన లక్ష్యమని గోర్ పేర్కొన్నారు.

## నన్ను ఇరికించినవారిని వదిలే ప్రసక్తే లేదు

అమ్మలేదని, అన్యాయంగా అరెస్ట్ చేశారంటూ హల్ చల్ చేశారు. ఏదేమైనా తనను ఇందులో ఇరికించిన వారిని వదిలి పెట్టబోనన్నారు. పైన ఉన్న దేవుడు అన్నీ చూస్తున్నాడని, అంతా ఆయన చూసుకుంటాడంటూ పోలసు జీపులో వెళ్లిపోయారు. లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు విధించిన రిమాండ్ నేటితో ముగియడంతో ధనుంజయరెడ్డి, గోవిందప్ప మినహా మిగతా 10 మందిని నేడు కోర్టులో హాజరు పరిచారు సిట్ అధికారులు. అనంతరం వారిని జైళ్లకు తరలించారు.ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టు ప్రాంగణంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనను ఈ కేసులో అన్యాయంగా ఇరికించారని ఆరోపిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. రిమాండ్ గడువు ముగియడంతో సిట్ అధికారులు ఆయన్ను ఈరోజు కోర్టులో హాజరుపరిచారు.విచారణ అనంతరం కోర్టు నుంచి బయటకు వస్తున్న సమయంలో చెవిరెడ్డి తన ఆవేదనను వెళ్లగక్కారు. "నాకు మద్యం తాగే అలవాటు లేదు, నేను ఎప్పుడూ అమ్మలేదు. ఈ కేసులో నా తప్పేమీ లేదు. అయినా నన్ను అన్యాయంగా అరెస్ట్ చేశారు" అంటూ ఆరోపించారు. తనను ఈ కేసులో ఇరికించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోనని ఆయన హెచ్చరించారు. "పైన ఉన్న దేవుడు అన్నీ చూస్తున్నాడు, ఆయనే అంతా చూసుకుంటాడు" అని వ్యాఖ్యానిస్తూ పోలీసు జీపు ఎక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు.లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు విధించిన రిమాండ్ గడువు నేటితో ముగియడంతో సిట్ అధికారులు చెవిరెడ్డితో పాటు మొత్తం 10 మందిని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, గోవిందప్ప మినహా మిగతావారిని కోర్టుకు తీసుకువచ్చారు. విచారణ అనంతరం నిందితులందరినీ తిరిగి జైళ్లకు తరలించారు.

## డయేరియాతో ఎవరూ చనిపోలేదు.. వదంతులు నమ్మొద్దు

మంత్రి సత్యకుమార్ తెలిపారు.ప్రభుత్వ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మరో మంత్రి నారాయణ, ఎంపీ కేశినేని చిన్నితో కలిసి డయేరియా ప్రభావిత ప్రాంతంలో ఆయన పర్యటించి బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం తరఫున చేపట్టిన చర్యలను మంత్రులకు అధికారులు వివరించారు."మంచినీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ నీటి నమూనాలను పరీక్షకు పంపాం. నెగెటివ్ రిపోర్టు వచ్చినా మంచినీటి సరఫరా నిలిపివేశాం. బయట నుంచి మినరల్ వాటర్ క్యాన్లతో సరఫరా చేస్తున్నాం. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. స్థానికులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నాం. ఇంటింటికీ వెళ్లి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చాం. డయేరియాతో ఎవరూ చనిపోలేదు.. వదంతులు నమ్మొద్దు. మొదటిసారి ల్యాబ్ రిపోర్ట్‌లో నెగెటివ్ వచ్చింది. రెండో విడత నమూనాలను కూడా ల్యాబ్‌కు పంపాం" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## మీ స్పందన తెలియజేయండి

తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరో ఆసక్తికరమైన మలుపు తిరిగింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణపై స్పందన తెలియజేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీని కోరారు. వారి వాదనలపై పార్టీ అభిప్రాయాన్ని మూడు రోజుల్లోగా తెలపాలని సూచిస్తూ లేఖ రాయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే, కారు గుర్తుపై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీకి దగ్గరైన సంగతి తెలిసిందే. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. ఇటీవల స్పీకర్‌ను కలిసిన సదరు ఎమ్మెల్యేలు తమపై వచ్చిన ఆరోపణలపై లిఖితపూర్వకంగా వివరణ సమర్పించారు.ఆ వివరణలో తాము బీఆర్ఎస్ పార్టీని వీడలేదని, ఇప్పటికీ అదే పార్టీలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. కేవలం నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిశామని తెలిపారు. తాము పార్టీ మారినట్లుగా తప్పుడు ప్రచారం చేసేందుకు తమ ఫొటోలను మార్ఫింగ్ చేశారని వారు తమ వివరణలో పేర్కొన్నారు.

## గ్రూప్ -1 పోస్టుల పేరిట రూ.1700 కోట్ల కుంభకోణం

కాంగ్రెస్ నేతలు గ్రూప్-1 పోస్టుల పేరిట రూ.1700 కోట్ల కుంభకోణానికి తెరతీశారని మాజీ ఐపీఎస్, బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు.తాను, దాసోజు శ్రవణ్‌తో కలిసి, కేటీఆర్ ఆదేశాల మేరకు టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయానికి వెళితే, అక్కడ ఓ నిరుద్యోగి చెప్పిన మాటలు విని విస్తుపోయానన్నారు.ఆ నిరుద్యోగి ఒక కాంగ్రెస్ నాయకుడికి ఫోన్ చేస్తే, ట్రాన్స్‌ఫర్ పోస్టులకు రూ.30 లక్షలు, డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ ఎస్పీ ఉద్యోగాలకు రూ.30 లక్షలు సరిపోదని,రూ.3 కోట్లు ఇస్తేనే ఉద్యోగం వస్తుందని చెప్పాడని ఆరోపించారు.ఒక్కో పోస్టుకు రూ.3 కోట్లు అంటే 563 పోస్టులను రూ.1700 కోట్లకు అమ్మాలని చూశారని విమర్శించారు.

## ఈశాన్య భారతం దేశానికే 'గ్రోత్ ఇంజిన్': ప్రధాని మోదీ

ఈశాన్య భారతదేశం ఇప్పుడు దేశానికే ఒక 'గ్రోత్ ఇంజిన్' (వృద్ధి చోదక శక్తి) అని, గత 11 ఏళ్లలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శనివారం మిజోరంలో పర్యటించిన ఆయన, రాష్ట్రంలో రూ. 9,000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఒకప్పుడు 'సరిహద్దు రాష్ట్రం'గా పిలిచే ఈశాన్యం, ఇప్పుడు దేశానికి 'ఫ్రంట్ రన్నర్'గా మారిందని ఆయన అభివర్ణించారు.ఈ పర్యటనలో భాగంగా అత్యంత కీలకమైన 51.38 కిలోమీటర్ల బైరబీ-సైరంగ్ రైల్వే ప్రాజెక్టును ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. దీంతో పాటు ఐజ్వాల్‌ను దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, కోల్‌కతా, గువాహటిలతో కలిపే మూడు కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కొత్త రైల్వే లైన్, సర్వీసులతో మిజోరం కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడనుంది.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'కాలాదాన్ మల్టీమోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్ట్' గురించి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే మిజోరంతో పాటు ఇతర ఈశాన్య రాష్ట్రాలు నేరుగా బంగాళాఖాతంతో అనుసంధానం అవుతాయని తెలిపారు. మయన్మార్ మీదుగా సాగే ఈ రవాణా కారిడార్, భారతదేశ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'లో భాగమని, ఇది ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుందని మోదీ వివరించారు.

# భారత ప్రధానిగా నాలుగోసారీ నరేంద్రమోదీనే


ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. '1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు' అని చంద్రబాబు తేల్చి చెప్పారు.ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. '20-25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నా' అని చంద్రబాబు వెల్లడించారు.ఏ ఏడాదికి ఆ ఏడాది ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపిన చంద్రబాబు.. ఈ సంవత్సరం డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగామని చెప్పారు. '2028-29 నాటికి రూ.29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం.. 2029-2034 నాటికి రూ.57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు ఉన్నాయి. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది' అని చంద్రబాబు స్పష్టం చేశారు.2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985కి సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. '2029-2034 నాటికి తలసరి ఆదాయం రూ. 10,55,000కి సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు.. నిర్దిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. మెగా డ్రీమ్స్ ఉండాలి.. సంకల్పం ఉండాలి.. అప్పుడు సాధ్యమే' అని చంద్రబాబు అన్నారు. విజన్-2020 డాక్యుమెంట్ సాకారమయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదని చంద్రబాబు అన్నారు.' భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా చేయాల్సిన అవసరం ఉంటుంది. 'సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం.. అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు ముఖ్యమే కానీ.. సమాజం గురించి కూడా ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు.. విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు' అని చంద్రబాబు అన్నారు.రాబోయే దశాబ్ద కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యమని, ఇందుకోసం ఒక స్పష్టమైన, బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. 2034 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)ని రూ. 57 లక్షల కోట్లకు, ప్రతి వ్యక్తి తలసరి ఆదాయాన్ని రూ. 10.55 లక్షలకు చేర్చడమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. 'వే2న్యూస్' సంస్థ నిర్వహించిన కాంక్లేవ్‌లో పాల్గొన్న ఆయన, 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను ఆవిష్కరించి, భవిష్యత్ కార్యాచరణను వివరించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "కేవలం విజన్ రూపొందించడంతోనే సరిపెట్టకుండా, దాన్ని ఆచరణలో సాధ్యం చేసే దిశగా పనిచేయాలి. జాతీయ స్థాయిలో 'వికసిత్ భారత్-2047'కు అనుగుణంగా రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను సిద్ధం చేశాం. ఈ లక్ష్యాలను సాధించడం అసాధ్యమేమీ కాదు. కచ్చితమైన ఆలోచన, బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే" అని అన్నారు. రాష్ట్రంలోని భాగస్వాములందరినీ కలుపుకొని ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు.రాష్ట్ర ఆర్థిక ప్రగతికి సంబంధించిన నిర్దిష్ట లక్ష్యాలను ఆయన ప్రజల ముందుంచారు. "ఈ ఏడాది, గత ఏడాది రెండంకెల వృద్ధి సాధించగలిగాం. ఇదే స్ఫూర్తితో 2028-29 నాటికి రాష్ట్ర జీఎస్‌డీపీని రూ. 29.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేరుస్తాం. ఆ తర్వాత, 2034 నాటికి జీఎస్‌డీపీని రూ. 57.21 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ. 10.55 లక్షలకు పెంచేలా ప్రణాళికలు రూపొందించాం. ఈ మెగా డ్రీమ్‌ను నిజం చేసే బాధ్యతను ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.గత అనుభవాలను గుర్తుచేసుకుంటూ, "ఒకప్పుడు భారతీయులకు ప్రపంచంలో సరైన గుర్తింపు లేని సమయంలో, తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ప్రధానిగా చేపట్టిన సంస్కరణలతో దేశ ప్రగతి పరుగులు పెట్టింది. 2038 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్-1 స్థానానికి చేరుకుంటుంది. ఇందులో తెలుగువారి పాత్ర కీలకంగా ఉండాలి" అని ఆకాంక్షించారు. తాను గతంలో అమలు చేసిన విజన్ 2020 సాకారమైన తర్వాత కూడా అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాలి. సూపర్ సిక్స్ పథకాల గురించే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి చెందేది కాదు, విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం.

# సర్కార్ నడుపుతున్నరా.. సర్కస్ నడుపుతున్నరా

తప్పు మాదంటే మాది కాదంటూ హైడ్రా, జీహెచ్ఎంసీ , జలమండలి శాఖలు కీచులాడుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే చిన్నారి మ్యాన్‌హోల్‌లో పడిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వంపై సీరియస్ అయ్యారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేశారు. సర్కార్ నడుపుతున్నరా.. లేక సర్కస్ నడుపుతున్నరా అని మండిపడ్డారు.ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల నగరంలో నిన్న ఒక చిన్నారి తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో పడిపోయిందని ఫైర్ అయ్యారు. అదృష్టవశాత్తూ పాప ప్రాణాలు దక్కాయని చేసిన తప్పును దిద్దుకోవాల్సిన మున్సిపల్ శాఖలోని మూడు విభాగాలేమో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయని ధ్వజమెత్తారు. తప్పు హైడ్రాది అని జీహెచ్ఎంసీ ప్రకటిస్తే.. తప్పు మాది కాదని జలమండలిది అని హైడ్రా చేతులు దులుపుకుందని ఆరోపించారు. ఆ వెంటనే అసలు మాకేం సంబంధం లేదని జలమండలి చేతులెత్తేసిందని సెటైర్లు వేశారు. మున్సిపల్ శాఖను కేవలం కాసుల వేటకు వాడుకోవడంలో రేవంత్ బిజీగా ఉంటే, ఆయన శాఖలోని విభాగాలేమో సమన్వయలేమితో నగరవాసులకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నాయని కేటీఆర్ ట్వీట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు.యాకుత్‌పురాలో జరిగిన ఘటనలో అదృష్టవశాత్తూ పాప ప్రాణాలతో బయటపడిందని, లేదంటే ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత తప్పును సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం దారుణమని అన్నారు. జీహెచ్ఎంసీ వారు ఇది హైడ్రా తప్పంటే, వారు అది జలమండలి పొరపాటని చేతులు దులుపుకున్నారని తెలిపారు. అసలు తమకు సంబంధమే లేదని జలమండలి ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు.మున్సిపల్ శాఖలోని మూడు కీలక విభాగాల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడిందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కాసుల వేటపైనే దృష్టి పెట్టారని, పరిపాలనను గాలికొదిలేశారని విమర్శించారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల నగర ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్కార్ నడుపుతున్నారా?.. సర్కస్ నడుపుతున్నారా? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల నగరంలో నిన్న ఒక చిన్నారి తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో పడిపోయిందని.. అదృష్టవశాత్తూ పాప ప్రాణాలు దక్కాయి. చేసిన తప్పును దిద్దుకోవాల్సిన మున్సిపల్ శాఖలోని మూడు విభాగాలేమో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు."తప్పు హైడ్రాది అని జీహెచ్ఎంసీ ప్రకటిస్తే.. తప్పు మాది కాదు జల మండలిది అని హైడ్రా చేతులు దులుపుకుంది. ఆ వెంటనే అసలు మాకేం సంబంధం లేదని జలమండలి చేతులెత్తేసింది!. మున్సిపల్ శాఖను కేవలం కాసుల వేటకు వాడుకోవడంలో రేవంత్ బిజీగా ఉంటే, ఆయన శాఖలోని విభాగాలేమో సమన్వయలేమితో నగరవాసులకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నాయి" అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, భారతీయ జనతా పార్టీల మధ్య కొనసాగుతున్న రహస్య మైత్రిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి.. చోటే భాయ్‌కి చీమ కూడా కుట్టకుండా బడే భాయ్ పార్టీ బీజేపీ పహారా కాస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్ని సమస్యలొచ్చినా.. రేవంత్ ఎన్ని స్కాములకు పాల్పడినా, బీజేపీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 నిర్వహణలో ఘోరమైన అవకతవకలు జరిగి ఏకంగా పరీక్షనే రద్దు చేయాలని హైకోర్టు చెప్పినా రాష్ట్ర బీజేపీ కిమ్మనదు అని ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసిన నేరపూరిత నిర్లక్ష్యం మీద డబ్బులకు జాబులు అమ్ముకున్నారన్న ఆరోపణల మీద బీజేపీ మౌనానికి కారణమేంది? బీఆర్ఎస్ హయాంలో ప్రతిదానికీ సీబీఐ ఎంక్వైరీ అని ఒంటికాలి మీద లేచిన బీజేపీ నేతలు గ్రూప్-1 స్కాం మీద అదే విచారణ ఎందుకు కోరడం లేదు? రేవంత్-బీజేపీల రహస్య మైత్రికి ఇది తాజా ఉదాహరణ మాత్రమే! అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్‌గా డా. ఏ. సిరి బాధ్యతల స్వీకరణ





(మొదటి పేజీ తరువాయి..)

పి. రంజిత్ భాషను మర్యాదపూర్వకంగా క్యాంప్ ఆఫీసు లో కలిసి కర్నూలు జిల్లా అభివృద్ధి అంశాలపై చర్చించుకున్నారు అనంతరం కలెక్టర్ కార్యాలయం అంతా కలియ తిరిగి, విభాగాల వారీగా అన్ని ఆఫీసులను స్వయంగా తనిఖీ చేసి విషయాలను తెలుసుకున్నారు తరువాత పాత్రికేయుల సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడం, జిల్లాలో త్రాగునీటి సమస్యలు పరిష్కరించడం, భూగర్భ జలాల పెంపుపై చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు.అలాగే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ ద్వారా పారిశ్రామికాభివృద్ధి చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. విద్యా రంగం బలోపేతానికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యా వాతావరణం మెరుగుపడేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామీణ పారిశుధ్యం, ప్రభుత్వ ఆసుపత్రుల మరమ్మతులు, ప్రజల నుండి పి.జి.ఆర్.ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించడంపై దృష్టి సారిస్తామని ఆమె వివరించారు. రెవెన్యూ భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రతి విషయాలను ప్రజలకు చేర్చే మీడియా పాత్ర చాలా ముఖ్యమైనదని అభివృద్ధికి మీడియా కూడా భాగస్వాములు కావాలని కోరారు తదనంతరం నూతన కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయడమే చంద్రబాబు లక్ష్యం

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవాలంటే అది ప్రజా ఉద్యమం ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కేవలం నిరసనలతో కాకుండా, ప్రజలంతా ఏకమై ఉద్యమిస్తేనే కేంద్రం వెనక్కి తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.విశాఖ ఉక్కు పరిరక్షణే తమ పార్టీ ధ్యేయమని పునరుద్ఘాటించిన బొత్స, స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయడమే చంద్రబాబు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తమ పార్టీ వైఖరి మొదటి నుంచి స్పష్టంగా ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు చేతుల్లోకి వెళ్లనివ్వబోమని ఆయన తేల్చిచెప్పారు.కొంతకాలంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోతున్నారనే ప్రచారం మళ్లీ ఊపందుకోవడంతో వైసీపీ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. విశాఖలో ఆ పార్టీ నేతలు ఇప్పటికే ఆందోళనలు చేపట్టారు. ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామని ఆ పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు.గతంలో కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నించినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దాంతో కేంద్రం ఆ నిర్ణయం నుంచి తాత్కాలికంగా వెనక్కి తగ్గింది. నష్టాల్లో ఉన్న ప్లాంట్‌కు ఆర్థికంగా చేయూతనివ్వడంతో ఆందోళనలు కొంతకాలం సద్దుమణిగాయి. అయితే ఇప్పుడు మళ్లీ ప్రైవేటీకరణ వార్తలు తెరపైకి రావడంతో, బొత్స లాంటి సీనియర్ నేతల వ్యాఖ్యలతో ఈ అంశం రాష్ట్రంలో మరోసారి రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం రాష్ట్రంలో మరోసారి సంచలనంగా మారింది. గతంలోనే స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం అడుగులు వేసింది.అయితే రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తంకావడంతో ప్రైవేటీకరణ నుంచి వెనక్కి తగ్గింది. కానీ ప్లాంట్ నష్టాల్లో ఉందని, ఆర్థిక సాయం చేసింది. ఆ తర్వాత ప్లాంట్ ఉద్యమం అడుగున పడింది.కానీ ఇటీవల కాలంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాబోతోందనే ప్రచారం ఊపందుకుంది. దీంతో అధికార పార్టీ ఖండించింది. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గళం విప్పింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని ప్రకటించింది. విశాఖలో ఆందోళనలు నిర్వహించింది. స్టీల్ ప్లాంట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ చేయనివ్వమని ఆ పార్టీ నేతలు హెచ్చరించారు.తాజాగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కూడా అదే మాట చెప్పారు. విశాఖ ఉక్కు పరిరక్షణే తమ ధ్యేయమని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయనివ్వమన్నారు. ప్రజా ఉద్యమంగా మారితేనే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగుతుందని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయడం చంద్రబాబు నైజమని బొత్స సత్యనారాయణ విమర్శించారు.ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ తదితరులు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు హాజరయ్యారు.ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

# శ్లాబ్ ఎక్కడిదాకా అయింది.. బిల్లులు వస్తున్నాయా?

ఇంటి శ్లాబ్ ఎక్కడి వరకు వచ్చింది..అధికారులు మీకు సహకరిస్తున్నారా'అంటూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. గురువారం మంత్రి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ కాల్ సెంటర్, హెల్ప్‌డెస్క్, ఇందిరమ్మ ఇళ్ల కాల్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులతో ఫోన్‌లో మాట్లాడారు.ముందుగా వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం లబ్ధిదారుతో మాట్లాడారు. 'బేస్‌మెంట్ వరకు మా ఇల్లు పూర్తయింది. కానీ ఇంకా బిల్లు రాలేదు'అని ఆమె చెప్పారు. దీనికి మంత్రి స్పందిస్తూ బేస్‌మెంట్ పూర్తయి ఎన్ని రోజులైంది, దాని ఫొటోలు అప్‌లోడ్ చేశారా అని అడిగారు. అప్పుడు అక్కడే ఆధార్ నంబర్‌తో అన్నీ పరిశీలించారు. రూ.లక్ష వచ్చే సోమవారం మీ బ్యాంక్ అకౌంట్‌లో పడతాయని పొంగులేటి చెప్పారు. మరో వ్యక్తి ఫోన్ చేసి గ్రేటర్ హైదరాబాద్‌లో ఎప్పుడు ఇళ్లు ఇస్తారని అడగ్గా, పొంగులేటి స్పందిస్తూ నగరంలో స్థల సమస్య ఉందని, త్వరలోనే పరిష్కారం కనుగొని అర్హులందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

### ఉదయం 7 నుంచి రాత్రి 9 వరకు

టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ ఫోన్ 1800 599 5991 రోజూ ఉదయం 7 నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించడంతోపాటు వాటిని పరిష్కరించడంలో చొరవ చూపడానికి ఈ కాల్ సెంటర్ ను వినియోగించుకోవచ్చన్నారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల వద్దకు తీసుకెళ్లి చర్యలు తీసుకుని లబ్ధిదారులకూ ఆ వివరాలను తెలియచేస్తారని పొంగులేటి చెప్పారు. అవినీతికి ఆస్కారం లేకుండా ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు తదితరులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల 15వ తేదీన కామారెడ్డిలో నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుంటే, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అడ్డుకుంటోందని సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు.

# జీలుగుమిల్లి మండలంలో నేవీ ఆయుధ డిపోపై అపోహలు వద్దు

**- ఇది కేవలం ఆయుధాలు భద్రపరిచే డిపో మాత్రమే తయారీ యూనిట్ కాదు**

**- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



జీలుగుమిల్లి మండలంలో నిర్మాణం కాబోయే నేవీ ఆయుధ డిపోపై వ్యాప్తి చెందుతున్న అపోహలను నమ్మొద్దని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.ఇది ప్రాంత అభివృద్ధికి దోహదం చేసే ప్రాజెక్టు మాత్రమేనని స్పష్టం చేశారు.

- 1129 ఎకరాల్లో భూసేకరణ జరిగినప్పటికీ, కేవలం 33 ఎకరాల్లోనే డిపో నిర్మాణం జరగనుంది.
- మిగిలిన భూమిలో ఉద్యోగుల కోసం ఇళ్లు, పాఠశాలలు, ఆసుపత్రి వంటి సౌకర్యాలు ఏర్పడతాయి.
- కేవలం 37 కుటుంబాలు మాత్రమే ప్రభావితమవుతాయి వారికి పూర్తి పరిహారం ఇచ్చిన తర్వాతే భూమి ఖాళీ చేయిస్తారు.
- గిరిజనుల అభివృద్ధి కోసం ఈ ప్రాజెక్టును తీసుకువచ్చారని తెలిపారు.
- రాబోయే జనవరిలో శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది.

ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వీ,ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , ఎంపీ పుట్టా మహేష్ , ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఏలూరులో నేవీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై, ప్రాజెక్టు వివరాలను చర్చించారు.

# సీఐటీయూ ప్రాంతీయ కమిటీ ఎన్నిక



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు
( రిపోర్టర్- రంజిత్ చిత్తూరి)

సీఐటీయూ శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శ్రీకాళాహస్తి, తొట్టంబేడు మండలాల సీఐటీయూ సంయుక్త మహా సభలు జరిగాయి. ఈ సభల సందర్భంగా ప్రాంతీయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొప్పల గురునాధం, ప్రధాన కార్యదర్శిగా పెనగడం గురవయ్య, కోశాధికారిగా రేవతితో పాటు మరో 15 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. శ్రీకాళహస్తి ప్రాంతంలోని కార్మిక, కర్షకుల సమసస్యలపై నూతన కమిటీ అలుపెరగని పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కావలికి కొత్తగా ముగ్గురు న్యాయవాదులు .

కావలి : గాయత్రి వార్తలు
కిషోర్ రిపోర్టర్ దాసరి



కావలి మద్దురుపాడు చెందిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ పులిచక్రపాణి అలాగే అవార్డు మాజీ కౌన్సిలర్ పులి రజిని మరియు రమేష్ ఇటీవల న్యాయవాది విద్యాభ్యాసంలో ఉత్తీర్ణులు కావడం జరిగింది. మూడు సంవత్సరాల లా కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకుని శనివారం అమరావతిలోనే హైకోర్టు బార్ కౌన్సిలర్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నుంచి ప్రయోజనాలు ఆఫ్ ఎన్రోల్మెంట్ యాజ న్యాయవాదులుగా ప్రమాణం చేసి సర్టిఫికెట్లను పొందారు. పొందిన వారు చక్రపాణి, రజిని, రమేషు ముగ్గురు కావలి పట్టణంలోని మధురపాడు లో ఒకటో వార్డు కావడం విశేషం. కావలి పట్టణ తోటి లాయర్లు స్నేహితులు వారిని చరవాణి ద్వారా అభినందించారు.

# నూతన కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :
( రిపోర్టర్- రంజిత్ చిత్తూరి)

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన ది కోపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ షేక్.ఖాదర్ బాషా మరియు సిఓ.ఎం ధనుంజనేయులు మరియు కమిటీ మెంబర్స్ లు ఏ. మురళి, ఏ. బాబు రెడ్డి,ఆర్ముగమ్, దొరబాబు,అనిల్ కుమార్,రాంబాబు,గోవర్ధన్, కవిత ఎమ్మెల్యే నివాసం నందు కలిసి ఘనంగా సన్మానించి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి శ్రీకాళహస్తి పట్టణానికి మంచి పేరు తీసుకు రావాల్సిందిగా తెలియజేసి నూతనంగా ఎన్నికైన చైర్మన్ మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు

# తెలంగాణ సాయుధ రైతంగ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదే.

**- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర ను వక్రీకరించాలని చూస్తే సహించేది లేదు.**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

గాయత్రి వార్తలు
మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో శనివారం రోజున సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు అధ్యక్షతనలో జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సభలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించాలని చూస్తున్నారని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఎటువంటి సంబంధం లేని వాళ్ళు కూడా చరిత్ర కారులుగా చెలామణి అవ్వాలని కుట్ర పన్నుతున్నారని,భూస్వాములకు వ్యతిరేకంగా విరోచితమైన పోరాటన్ని నడిపింది కమ్యూనిస్టులేనని,భూమి కోసం భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటం ఎందరో కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు అమరులైనారని, భూస్వాముల దగ్గర ఉన్న భూములను 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, రాజకీయంగా ఎదగాడానికి కొందరు చరిత్రను వక్రీకరించాలని చూస్తున్నారని ఇటువంటి కుట్రలు మానుకోకపోతే తెలంగాణ ప్రజలు చూస్తు ఉరుకోబోరని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమంలో చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం,బీమి రెడ్డి నర్సింహారెడ్డి వంటి అనేక మంది కమ్యూనిస్టు నాయకుల చరిత్ర ఉందని మార్క్సిస్టు మేధావి, ఉత్తమ పార్లమెంటీయన్ అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ ఘనంగా



నిర్వహించి ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏచూరి ఉద్యమాలను స్పూర్తిదాయకంగా తీసుకుని భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మడల నాయకులు,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**- సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్**

గాయత్రి వార్తలు
మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కమలాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల ముందు డైలీ వేజ్ వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు అయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు గత 30 సంవత్సరాలు పైగా



జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని కానీ ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చారని దీని ఫలితంగా డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గుతున్నాయని డైలీ వేజ్ వర్కర్లకు అన్యాయం జరుగుతుందన్నారు. 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని, గత సమ్మె కాలపు వేతనాలు డైలీ వేజ్ వర్కర్లకు వెంటనే చెల్లించాలని, కొత్త మోను వల్ల పెరిగిన పని భారనికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలని, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులను డైలీ వేజ్ వర్కర్లగా నియమించాలని,విద్యార్థులతో పాటుగా కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని, పది లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, డైలీ వేజ్ వర్కర్లందరికీ వేతనంతో కూడిన వారంతపు సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైలీ వేస్ వర్కర్లు,సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ టీచర్స్ డే వేడుకలు

గాయత్రి వార్తలు
హైదరాబాద్ మూసాపేట్ లో చిత్తరమ్మా టెంపుల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది లబ్ధిదారులు ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు ద్వారా లాభం పొందారు. ప్రముఖ వైద్యులు, నిపుణులు సమాజానికి అవసరమైన వైద్య సలహాలు అందించారు.అదే సందర్భంలో, టీచర్స్ డే ను పురస్కరించుకుని సమాజానికి మార్గదర్శకులైన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. విద్యారంగానికి విశేష సేవలందించిన గురువులను లయన్స్ క్లబ్ నాయకులు సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, లయన్సక్లబ్ జిల్లా 320 హెచ్ గవర్నర్ గంపా నాగేశ్వర్ రావు , ఐపిడిజి లయన్ మనోహర్ రెడ్డి, జిల్లా జిఎస్టీ కల్లూరి




శ్రీనివాస్ , రీజియన్ ఛైర్పర్సన్ టిటి రెడ్డి , జీడీసీ, ఏం.ఎస్ ప్రకాష్ , లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ పారడైస్ అధ్యక్షులు చంద్రమోహన్ నరేసేపల్లి , కార్యదర్శి సుమన్ వేల్పుల, కోశాధికారి విజేందర్ రెడ్డి, క్లబ్ జిఎస్టీ కాసం శ్రీనివాస్ గారు, ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీధర్ చందన్, ప్రాజెక్ట్ కో చైర్మన్ అయిత రమేష్, ఇతర లయన్స్ క్లబ్ నాయకులు, కార్పొరేటర్స్ శిరీష బాబురావు , కోడిచర్ల మహేందర్ , ఇతర నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై విజయవంతం చేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ అధ్యక్షుడు చంద్రమోహన్ మాట్లాడుతూ "సమాజ సేవే మా ప్రధాన లక్ష్యం. ఆరోగ్యం, విద్య రెండు కూడా సమాజ అభివృద్ధికి మూలస్థంభాలు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా చేస్తాము" అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని రాజకీయ నాయకులకు, లయన్స్ సభ్యులకు, నీలిమ రినోవా హాస్పిటల్ వైద్యులకు, ఏం.ఎస్ రెడ్డి కంటి ఆసుపత్రి బృందం కు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బృందంకు, వాలంటీర్లకు, పాల్గొన్న ప్రజలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా పథకాన్ని హర్షిస్తున్నాం

**- సిపిఐ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం**

గాయత్రి వార్తలు
కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా కల్పించిన సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ - ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అశ్వారావుపేట యూనియన్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు గడ్డం వివేక వెంకటస్వామి, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ కార్మికులకు పదిలక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడం హర్షించదగిన విషయం అని కార్మిక వర్గం లో పేద బడుగు బలహీన వర్గానికి చెందిన లక్షల మంది ఉన్నారని, వారికి బీమా సదుపాయం కల్పించడం స్వాగతిస్తున్నామని, కమ్యూనిస్టులు, కార్మిక సంఘాల పోరాట ఫలితమే కార్మికుల హక్కుల సాధనకు తార్కాణం అని భవిష్యత్తులో కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చినా సిపిఐ పార్టీ అండగా నిలబడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు



గన్నిన రామకృష్ణ, సిపిఐ అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, ఏఐటియుసి-అశ్వారావుపేట ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె షాహిద్, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె అసేన్, సెక్రటరీ టీ. రామారావు, ఐ. జై బాబు, ఏ బలరాం, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ సభ్యులు, సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంటేరు ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన బీజేపీ యువ నాయకులు సల్ల శ్రీనివాస్..



గాయత్రి వార్తలు
గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకులు సల్ల శ్రీనివాస్ శనివారం రోజున జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామంలో వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతాప్ రెడ్డి ని పరామర్శించి ప్రాగాడ సారుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో శ్రీగిరి పల్లి నర్సింలు (చిత్ర ఆర్ట్స్) తదితరులు పాల్గొన్నారు.



# రెండో బేబీ కోసం ప్లాన్ చేస్తున్నాం

## రామ్‌చరణ్- ఉపాసన దంపతులు వెల్లడి

టాలీవుడ్‌లో రామ్‌చరణ్-ఉపాసన దంపతులు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటారు. మొదట్లో ఉపాసన పై విమర్శలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ ఏడాది వీరిద్దరూ మెగా అభిమానులకు శుభవార్త అందించారు. పెళ్ళైన 11 ఏళ్ల తర్వాత ఉపాసన తల్లిగా మారారు. వీరికి పాప పుట్టగా, ఆ చిన్నారికి క్లీంకారా అని పేరు పెట్టారు. పాప పుట్టిన తర్వాత మెగా కుటుంబంలో ఆనందం అంబరాన్ని తాకింది. అయితే ఇప్పటి వరకు ఆ చిన్నారిని ప్రపంచానికి చూపించలేదు. అందుకే అభిమానులు కూడా ఆమెను చూడడానికి ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉపాసన మాట్లాడుతూ.. రెండో సంతానం పై స్పందించారు.. మొదటి బిడ్డ విషయంలో ఆలస్యం చేశాం. నేను పదేళ్ల తర్వాత తల్లిని అయ్యాను. ఆ సమయంలో విమర్శలు, ఒత్తిడి ఎదురైనా పట్టించుకోలేదు. కానీ రెండో బిడ్డ విషయంలో అలాంటి తప్పు చేయదలచుకోవడం లేదు. సెకండ్ చైల్డ్ కోసం నేను సిద్ధంగా ఉన్నాను అని చెప్పింది. అంతే కాదు రామ్‌చరణ్-ఉపాసన దంపతులు కుటుంబ విషయాలతో పాటు- వ్యాపార రంగంలో కూడా ముందుకు సాగుతున్నారు. నిర్మాతగా ఇప్పటికే విజయాలు అందుకున్న రామ్‌చరణ్, ఇప్పుడు థియేటర్ బిజినెస్లోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ మల్టీప్లెక్స్‌ను నిర్మించే ప్రాజెక్ట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ నిర్వహణ బాధ్యతలను ఉపాసన తీసుకోబోతున్నట్లు- తెలుస్తోంది. అపోలో గ్రూప్స్‌తో కలిసి పలు విజయవంతమైన వ్యాపారాలు నడిపిన అనుభవం ఉన్నందున, ఈ ప్రాజెక్టు కూడా ఆమె చేతుల్లో విజయవంతమవుతుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు- సమాచారం. మొత్తానికి మెగా అభిమానులకు ఇది నిజంగా గుడ్ న్యూస్.

# మిరాయ్ విజయంతో మనోజ్ ఆనందం తల్లి ఆశీర్వాదం తీసుకుని సెటబ్రేషన్స్



తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మిరాయ్' సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను కుటుంబం, స్నేహితులతో కలిసి మనోజ్ పండగ చేసుకున్నారు. తన తల్లి పాదాలకు నమస్కారం చేసి ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని.. అందరికంటే గర్వంగా ఫీలయ్యారని మనోజ్ వీడియో షేర్ చేశారు. తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు చెప్పారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వప్రసాద్ దీన్ని నిర్మించారు. 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ప్రతి ఇంట్లో నుంచి మనోజ్ గెలవాలి అని కోరుకున్న వారందరికీ పేరుపేరునా పాదాభివందనం. నామీద నమ్మకం పెట్టుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు. ఇకపై వరుస సినిమాలు చేస్తూ మీ అందరినీ అలరిస్తాను అని మనోజ్ తెలిపారు. ఇక మిరాయ్‌లో మహావీర్ లామా పాత్రలో మనోజ్ అందరినీ ఆకట్టుకుంటున్నారు.

# మిరాయ్ తొలిరోజు 27 కోట్లు వసూలు

చిత్ర విజయంతో...హీరో తేజ సజ్జా ఆనందం



యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది.తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.27.20 కోట్లు- వసూలుచేసినట్లు- తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ.7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు- నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు.'హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.



# దసరాకి ప్రారంభం!

'వీరసింహారెడ్డి' విజయం తర్వాత కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని కలిసి మరో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కనున్న ఈ చిత్రాన్ని వెంకట సతీశ్ కిలారు నిర్మించనున్నారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని దసరా పండగ సందర్భంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. చరిత్రను.. భారీ యాక్షన్‌ను ముడిపెట్టి ఓ వినూత్నమైన ఎపిక్ స్టోరీతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు.. బాలయ్య ఇందులో మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నట్లు చిత్ర బృందం ఇది వరకు ప్రకటించింది. బాలయ్య ప్రస్తుతం ఈ సినిమాతో పాటు దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోనూ ఓ చిత్రం చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. దీనిపైనా విజయ దశమికి స్పష్టత వచ్చే అవకాశమున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులు సమాంతరంగా చిత్రీకరణ చేసుకోనున్నట్లు తెలుస్తోంది.

# ఆ హీరో అత్యంత ప్రతిభావంతుడు.. కానీ, తగిన గుర్తింపు రాలేదు: జాన్వీకపూర్

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' . విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు.

"ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగపడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదు" అని జాన్వీకపూర్ అన్నారు.

ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. "ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైంది" అని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీవల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'(ఐఎఫ్ఎఫ్ఎం)లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.



# రెండోపెళ్లికి సిద్ధంగా ఉన్న నటి ఎస్తేర్



ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా. కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారొమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ- ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, - టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ గాసిప్స్ వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.